క్లుప్తంగా

దీపావళికి సహకరించండి


భూమన అభినయ్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అసోసియేషన్ నేతలు

తిరుపతి కల్చరల్: భారతీయ సంప్రదాయం పండుగ దీపావళిని పిల్లల నుంచి వృద్ధుల వరకు సంతోషంగా దీపావళి జరుపుకునేందుకు క్రాకర్స్ అసోసియేషన్ దోహదపడాలని డెప్యూటీ మేయర్, బాలాజీ క్రాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు భూమన అభినయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాలాజీ క్రాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాబు జగ్జీవన్ భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రానున్న దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు అసోసియేషన్ తోడ్పడాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించి తిరుపతి నగర అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఐదేళ్లుగా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా ఉన్న భూమన అభినయ్‌రెడ్డిని అసోసియేషన్ నేతలు ఘనంగా సత్కరించారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.భాస్కర్, ఉపాధ్యక్షుడు కె.సురేష్, కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి ఆదినారాయణ, సభ్యులు ఎస్‌కే.జానీ, లక్ష్మీపవతి, మురళీ యాదవ్, ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

వారపు సంతలో అన్నదానం

పాకాల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వారపుసంతలో సోమవారం రైతులు, వ్యాపారులు, ప్రజలకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సహకారంతో అన్నదానం చేశారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు, వ్యాపారులు భోజనానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సొంత నిధులతో అన్నదానం చేపట్టినట్లు తెలిపారు.

మూలస్థానమ్మ ఆలయ తాత్కాలిక ఈవోగా తిమ్మారెడ్డి



చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయ తాత్కాలిక ఈవోగా తిమ్మా రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఈవో రామకృష్ణారెడ్డి సెలవుపై వెళ్లడంతో తిమ్మారెడ్డిని నియమిస్తూ దేవదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పుట్టుకతో ఎవరూ నేరస్తులు కారు


మాట్లాడుతున్న జడ్జి రామచంద్రుడు

తిరుపతి లీగల్: పుట్టుకతో ఎవరూ నేరస్తులు కారని తిరుపతి పదో అదనపు జిల్లా జడ్జి టి.రామచంద్రుడు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని తిరుపతి మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి రామచంద్రుడు మాట్లాడుతూ నేర ప్రవృత్తిని విడనాడి మంచి మార్గంలో నడవాలని ఖైదీలకు సూచించారు. అప్పుడే కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

'ఏపీ రెవెన్యూ సర్వీసెస్' కార్యదర్శిగా అశోక్‌రెడ్డి


అశోక్‌రెడ్డిని అభినందిస్తున్న నేతలు

తిరుపతి అర్బన్: ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శిగా తిరుపతి అర్బన్ డెప్యూటీ తహసీల్దార్ ఎం.అశోక్‌రెడ్డి ఎన్నికయ్యారు. విజయవాడలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, వీఆర్వోల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు చెంగల్‌రాయులు అభినందించారు.

సదా నూతన కమిటీ ఎంపిక



తిరుపతి కల్చరల్: సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీని ఎంపిక చేశారు. తిరుపతిలోని శ్రీబాలాజీ షెడ్ ట్యాబ్ కెమిస్ట్ భవనంలో సోమవారం అసోసియేషన్ రాష్ట్ర సమావేశానికి నిర్వహించారు. సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా తిరుపతికి చెందిన వెంకటరత్నం, కార్యదర్శిగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన కరుణకుమార్, కోశాధికారిగా విజయవాడకు చెందిన సాధు వరప్రసాద్ ఎంపికయ్యారు. అసోసియేషన్ పూర్వపు అధ్యక్ష, కార్యదర్శులు పి.క్రిష్ణమూర్తి, కేపీ.రంగారావు, కోశాధికారి నరేష్‌బాబు, జిల్లా కెమిస్ట్ అండ్ ట్రస్ట్ అసోసియేషన్ నేతలు పీవీ.రత్నం, దిండుకుర్తి నరసింహులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలను సాధిద్దాం

తిరుపతి కల్చరల్: అహింసతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు కృషి చేద్దామని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎదురుగానున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అహింసని ఆయుధంగా మలిచి, నూలుపోగుతో బ్రిటీష్ సామ్రాజ్య సింహాన్ని దండించిన శాంతిమూర్తి గాంధీ అని గుర్తు చేశారు. శాంతి లేకుంటే మానవ మనుగడ కష్టమని ప్రపంచానికి తెలియజేసిన స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. సత్య సాధనలో జీవితాన్ని అర్పించడమేకాక కుల, మతాలను ఒక్కటి చేసి పదవులను తిరస్కరించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ హరిత, కాంగ్రెస్ నేత మాంగాటి గోపాల్‌రెడ్డి, బీజేపీ నేతలు, ప్రత్యేక రాయలసీమ సమితి అధ్యక్షుడు కూరపాటి సురేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణప్రాద్, వైఎస్ఆర్‌సీపీ నేతలు, గాంధీకి నివాళులర్పించారు.

ఆకట్టుకున్న ఛాయా చిత్ర ప్రదర్శన

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్, సంస్కార్ ఫౌండేషన్ సంయుక్తంగా గాంధీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన ఆకట్టుకుంది. దీన్ని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, తిలకించి అభినందించారు. పీఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ చైర్మన్ కె.శ్రీనివాసరావు, కార్యదర్శి డి.చంద్రమోహన్, వైస్ చైర్మన్ చంద్రమోహన్‌రావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు హర్షివర్ధన్‌రెడ్డి, సభ్యులు వివి.సుబ్రమణ్యం, సంస్కార్ ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ పాల్గొన్నారు.

గాంధీ బాటలో నడుద్దాం

తిరుపతి సిటీ: జాతిపిత మహాత్మా గాంధీ నేటి యువతకు ఆదర్శనీయమని, ఆయన బాటలో నడుద్దామని ఎస్వీయూ వీసీ రాజారెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా ఎస్వీయూలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఈసీ మెంబర్ పద్మనాభం, డీన్ అప్పారావు, సురేంద్రబాబు పాల్గొన్నారు.

మంగళం పంచాయతీలో..

తిరుపతి మంగళం: మంగళంలోని సప్తగిరినగర్, రణదీర్‌పురం పంచాయతీల్లో సోమవారం గాంధీ జయంతి నిర్వహించారు. ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సప్తగిరికాలనీలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం చేపట్టారు. రణధీర్‌పురం పంచాయతీలో వైఎస్సార్ సీపీ పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, పంచాయతీల అధ్యక్షులు మహ్మద్‌ఖాసీమ్ బాష, రజాక్ పాల్గొన్నారు.

గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి

తిరుపతి కల్చరల్: మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని టీటీడీ చీఫ్ ఆడిట్ అధికారి శేషశైలేంద్ర పిలుపునిచ్చారు. టీటీడీ పరిపాలనా భవనంలోగాంధీ జయంతిని జరుపుకున్నారు. గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్‌రెడ్డి, గోవిందరాజన్, డీఈవో భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

తిరుపతి క్రైం: ఎస్పీ కార్యాలయంలో గాంధీ జయంతిని జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అలాగే తిరుపతి నగరంలోని ఈస్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, అక్కినపల్లి మునికృష్ణ యాదవ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జయంతి కుమార్ నివాళులర్పించారు.

గాంధీ సిద్ధాంతాలే నేటి తరానికి ఆదర్శం

తిరుపతి సిటీ: గాంధీ సిద్ధాంతాలే నేటి తరానికి ఆదర్శమని ఎస్వీ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ప్రభాకరరెడ్డి తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు రెడ్డి శేఖర్, సరళ, లీలావతి, వాణి, సంతోష్, విద్యార్థి సంబంధాల అధికారులు గురివి రెడ్డి, చలం, చంద్రిక, రాజశ్రీ, మంజుల పాల్గొన్నారు.

గాంధీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

తిరుపతి తుడా: గాంధీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మేయర్ శిరీష, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులులర్పించారు. కార్పొరేటర్లు శైలజ, రేవతి, ఆది లక్ష్మి, వట్టికుంట నారాయణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళేశ్వర్‌రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఘన నివాళి

తిరుపతి రూరల్: తిరుపతి ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు పాల్గొన్నారు.

చంద్రగిరిలో..

చంద్రగిరి: మండలంలో సోమవారం గాంధీ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి తన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రగిరి ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగులు నరసింహారెడ్డి, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.



ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, నివాళులర్పిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష


గాంధీకి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి


నివాళులర్పిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత


గాంధీ విగ్రహం నివాళులర్పిస్తున్న వీసీ రాజారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు


సప్తగిరినగర్ పంచాయతీలో నివాళులర్పిస్తున్న ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి


రణధీర్‌పురంలో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ చేస్తున్న ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ


గాంధీజీకి నివాళులర్పిస్తున్న టీటీడీ చీఫ్ ఆడిట్ అధికారి శేషశైలేంద్ర


గాంధీకి నివాళులర్పిస్తున్న చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి


చంద్రగిరి బాలుర పాఠశాలలో..


ఎస్వీ వ్యవసాయ కళాశాలలో..


నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

పేదలకు వస్త్ర, అన్నదానం


పేదలకు అన్నదానం, వస్త్రదానం చేస్తున్న డాక్టర్ పీసీ.రాయులు, అతిథులు

తిరుపతి కల్చరల్: గాంధీ జయంతి సందర్భంగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్టు, డాక్టర్ వైఎస్ఆర్ ప్రజా ప్రస్థానం సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు ఆధ్వర్యంలో సోమవారం పేదలకు వస్త్రదానం, అన్నదానం చేశారు. అలాగే ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీ ఎం.జ్ఞానేంద్రరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎంతో మంది నేతలు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. డాక్టర్ పీసీ.రాయులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం పేదలకు చీరలు, జాకెట్లు, పంచెలు, టవళ్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది కొత్తపల్లి అజయ్‌కుమార్, ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, బండి మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు రేవతి, శైలజ, ఆదిలక్ష్మి, బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, షాబుద్దీన్, విజయభాస్కర్‌రెడ్డి, రాజేంద్రబాబు, ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ పాల్గొన్నారు.

మలబార్ నేషనల్ హబ్ సెంట్రలైజ్డ్ బేస్ ప్రారంభం


మలబార్ నేషనల్ హబ్ సెంట్రలైజ్డ్ బేస్‌ను ప్రారంభిస్తున్న మహారాష్ట్ర డెప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్

తిరుపతి కల్చరల్: ఇండియా ఆపరేషన్ కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు ముంబాయి అంధేరీ ఈస్ట్‌లోని మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్‌లో మలబార్ నేషనల్ హబ్ పేరుతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ హబ్‌ను మహారాష్ట్ర డెప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రారంభించారు. 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పిన ఈ హబ్ నుంచి భారతదేశంలో రిటైల్, ప్రొక్యూర్మెంట్ సప్లయి చైన్, బీ2బీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తిరుపతి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం హెడ్ రిజీష్ తెలిపారు. భారత దేశంలో మలబార్ బ్రాండ్ ప్రస్తుత, భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలకు కొత్త సదుపాయం వ్యూహాత్మక పునాది అవుతుందని పేర్కొన్నారు. 2024 నాటికి భారతదేశంలో 32, విదేశాలలో 12 షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని సోమవారం మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ విజయ్ కుమార్ గంగా పూర్వాలే, రాష్ట్ర మంత్రి జోగి రమేష్, ఎంపీ చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్ కుమార్ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

జేసీ మాతృమూర్తికి నివాళి


జేసీ మాతృమూర్తికి నివాళులర్పిస్తున్న మంత్రి ఆర్కే.రోజా


నివాళులర్పిస్తున్న స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి అర్బన్: తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే.బాలాజీ మాతృమూర్తి కేజీ.మంజులాదేవి(58)కి పలువురు నేతలు ఘన నివాళులర్పించారు. ఆమె అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున తిరుపతి ఎంఆర్‌పల్లి సర్కిల్ సమీపంలోని జేసీ బంగ్లాలో మృతిచెందారు. పలువురు నేతలు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మంత్రి ఆర్కే.రోజా, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి, చిత్తూరు ఎంపీలు గురుమూర్తి, రెడ్డెప్ప, కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి ఉన్నారు. సోమవా రం మధ్యాహ్నం తిరుపతి–కరకంబాడి మార్గంలోని గోవిందధామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఎన్ఐఏ సోదాలు

చిల్లకూరు: మావోయిస్టుల సానుభూతిపరులు అనే అనుమానంతో తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం అల్లీపురంలో నివాసం ఉండే ఉమ్మ డి నెల్లూరు జిల్లా కులనిర్మూలనా పోరాట సమితి అధ్యక్షుడు కావలి బాలయ్య ఇంట్లో, తిరుపతికి చెందిన న్యాయవాది క్రాంతి చైతన్య ఇంట్లో సోమవారం చెన్నైకి చెందిన ఎన్ఐఏ డీఎస్పీ రంజిత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు చేశారు. పలు పత్రాలను సీజ్ చేశారు. నవంబర్ నెల 2న హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుఅందించారు. తిరుపతి పట్టణంలోని న్యాయవాది క్రాంతి చైతన్య ఇల్లు, కార్యాలయాల్లో ఎన్ఐఏ అధికారు లు తనిఖీలు చేశారు. గతంలో ఈయన నక్సల్స్ తో కలిసి పని చేశారనే అనుమానాలు ఉండడంతోనే సోదాలు చేసినట్లు తెలుస్తోంది. న్యాయవాది మాట్లాడుతూ గతంలో మ్యాచింగ్ ఫండ్‌కు సంబంధించిన కేసు విచారణ నిమిత్తం వచ్చినట్లు అధికారులు చెప్పారని, సెల్‌ఫోన్‌తోపాటు పుస్తకాలు ఆదివాసులపై రాష్ట్ర కార్యదర్శి ఇచ్చిన నివేదికలను సీజ్ చేశారని తెలిపారు.

రుయాలో పడకేసిన పారిశుద్ధ్యం



పారిశుద్ధ్య లోపంపై పర్యవేక్షకులను నిలదీస్తున్న రుయా అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్, రుయాలో రోడ్డుపై పడేసిన బయో మెడికల్ వేస్ట్

- పారిశుద్ధ్య కార్మికుల పేరుతో కాంట్రాక్టర్ నిలువుదోపిడీ
- సంబంధంలేనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- రుయా అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్

తిరుపతి తుడా: రాయలసీమ పెద్దాసుపత్రిగా పేరుగాంచిన రుయాలో పారిశుద్ధ్యం లోపించింది. ఈ ఆసుపత్రిలో 1100 పడకల సామర్థ్యం ఉంది. నిత్యం వందలాదిమంది రోగులు వచ్చి వైద్య సేవలు పొందుతుంటారు. ఇక్కడ పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. ఎక్కడ చూసినా చెత్తా చెదారం దర్శమిస్తోంది. వార్డులు, బాత్‌రూమ్‌లలో దుర్గంధం వెదజల్లుతోంది. ప్రతి రోజూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏటా పారిశుద్ధ్యానికి రూ.కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేస్తున్నా ఫలితం లేదు.

ఏడాదికి రూ.6.60 కోట్లు

రుయాలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం ఏడాదికి రూ.6.60 కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రభుత్వ నిబంధనల మేరకు కార్మికులను నియమించుకుని ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాల్సి ఉంది. కాంట్రాక్టు తీసుకున్న ప్రైవేటు కంపెనీ పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలను సబ్ కాంట్రాక్టుకు ఇవ్వడంతోనే సమస్య తలెత్తింది. నిబంధనల ప్రకారం 204 మంది పారిశుద్ధ్య కార్మికులతో విధులు నిర్వర్తించాల్సి ఉంది. ఒక్కొక్కరికి నెలకు రూ.13,800 చొప్పున వేతనాలు ఇవ్వాలి. ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థ రావడంతో తెలివిమీరిన సదరు కాంట్రాక్టర్ ప్రతి రోజూ రెండుసార్లు రుయాకు వచ్చి హాజరు వేసుకుని వెళ్లేలా 70 మందిని నియమించుకున్నట్లు సమాచారం. వీరికి నెలకు సుమారు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు చెల్లించి మిగిలిన సొమ్మును స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పనులు సక్రమంగా చేస్తున్నట్లు అధికారులు మార్కులు వేయడం ద్వారా కాంట్రాక్టర్‌కు నిధులు మంజూరు చేస్తున్నారు. ఇలా ప్రతి నెలా రూ.55 లక్షలకు పైగా ప్రభుత్వ సొమ్ము పక్కదారి పడుతున్నట్లు సమాచారం.

బయోవేస్ట్ భయానకం

రోగులకు ఉపయోగించిన సిరంజీలు, సెలైన్ బాటిళ్లు, ఇంజెక్షన్లు, నీడిల్స్, కాటన్ తదితర బయోమెడికల్ వేస్ట్‌ను సంబంధిత ఏజెన్సీకి అతి జాగ్రత్తగా అందజేయాలి. వారు దూరంగా తీసుకెళ్లి ప్రజలకు ఇబ్బంది లేకుండా డిస్పోజ్ చేస్తారు. రుయాలో అందుకు భిన్నంగా బయోమెడికల్ వేస్ట్‌ను ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా చెత్తను ఆసుపత్రి ప్రాంగణంలోనే తగులబెడుతుండడంతో పొగతో రోగులు ఇబ్బంది పడుతున్నారు.

ఉపేక్షించబోము

రుయాలో పారిశుద్ధ్య లోపంపై ఉపేక్షించేది లేదని రుయా అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం రుయాలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. పారిశుద్ధ్యం లోపించడంపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం నెలకు రూ,55 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందన్నారు. ఎన్నిమార్లు హెచ్చరించినా ఫలితం లేదన్నారు. ఇకపై ఉపేక్షించేదిలేదన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ సీఎస్‌లకు ఆధారలతో సహా ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. 204 మంది సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండని, కాంట్రాక్టర్ దొడ్డిదారిన ఆ సంఖ్యను చూపుతూ నిలువు దోపిడీ చేయడం బాధాకరమన్నారు. ఇక్కడి లోపాలపై ప్రధాన కాంట్రాక్టు సంస్థకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



